# "ఊహించని నిజాలు"

## "మురళీకృష్ణ"



కుమారి మధురాణిగారికి---

గతవారం పత్రికలో ప్రచురితమైన మీ ''గులాబి ముళ్లు'' కథానిక చదివిన తరువాత, రచయిత్రి యైన మీకు ఈ అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మీ 'శారద' పాత్ర నాలో చలనం కల్గించిందంటే నమ్మండి. ఆవిడ అనుభవించిన ఆ జీవితానుభవాలు, మానసిక వేదన, ఇతరులు తన నర్థం చేసుకోకపోగా, శారద పొందే క్షోభ, నిజంగా మీరు స్త్రీ గనుక అంత సహజంగా చిత్రించగలిగారు కాని మరే పురుష రచయితో అయివుంటే, అంత వాస్తవికంగా ఉండదేమో అనిపిస్తుంది. ఎంత పురుషుడైనప్పటికీ మరి అంత కర్కశంగా ప్రవర్తిస్తారని మీరు ఊహించడం అంత సమంజసం కాదేమో ? శారద పూర్వగాథ యావత్తూ విని అర్థంచేసుకొన్న తర్వాత మోహన్‌లో కూడా హృదయపరిణామం కల్గించి, సుఖాంతం చేసి ఉంటే ఎలా ఉండేదో ఒక్కసారి ఊహించండి ? కాని ప్రతి కథలోనూ, నవలలోనూ చివరి కొచ్చేసరికి స్త్రీ పాత్రకు దుఃఖాంతము కల్గిస్తూ, వారిమీద పాఠకుల జాలిని చూరగొనేలా సృష్టిస్తారు రచయితలు సాధారణంగా.

మీ రచనా విధానానికీ, పాత్రపోషణకీ నా హృదయపూర్వక అభినందనలు. ముందు ముందు మీ లేఖిని ద్వారా ఇంకా మధురమైన కథావాహిని వెలువడుతుందని ఆశిస్తున్నాను.

మీ జవాబు కోరడం నా విఫలమనోరథం కాదనుకొంటాను.

—సెలవు.

''మధుమూర్తి.''

* * *

విజయవాడ,

2—8—63.

శ్రీ మధుమూర్తిగారికి,

నమస్తే !

మీ హృదయపూర్వక అభినందనలకు నా మనఃపూర్వక కృతజ్ఞతలు. 'మోహన్' లో పరిణామం కల్పించి, శారద పాత్రను సుఖాంతం చేసిఉంటే ఎలా ఉండేదో ఒక్కసారి ఊహించుకొనమని వ్రాశారు. కాని, ఒక్కమాట. శారద పాత్రను సుఖాంతం చేసిఉంటే, పాఠకులకు ఆవిడమీద ఇప్పుడు ఉన్నంత సానుభూతి, అభిమానం, జాలి, అప్పుడు ఉండదు. మీ రన్నట్లు ప్రతి రచయితా తన స్త్రీ పాత్రల నదేవిధంగా సృష్టించడానికి బహుశా కారణం అదే కావచ్చును. నా కథానిక మీలో చలనం కలిగించినదని వ్రాశారు. సంతోషం. నా శ్రమ వృథా కాలేదన్న ఆత్మసంతృప్తి నాకు మిగిలింది. మీకు కృతజ్ఞురాలను.

నమస్తే! —సెలవు "సుధారాణి"

*　*　*

హైదరాబాదు,

కుమారి సుధారాణిగారికి, 5—8—63.

నమస్తే! మీరు వ్రాసిన ఉత్తరం ఇప్పుడే చేరింది. అభినందిస్తూ వ్రాసిన నా ఉత్తరానికి మీరు జవాబిచ్చినందుకు నా కృతజ్ఞత చెప్పుకోవడం అవసరమనుకొంటాను. మీ రచనలను అభినందిస్తూ అనేకమంది అనేక విధాలుగా వ్రాసిన ఉత్తరాలకు ఓపికగా తిరిగి జవాబు వ్రాయడంతో మీరు తీసుకొంటున్న సహనం, శ్రమ మెచ్చుకోతగ్గది.

ఇంతకుముందు మీ కథానికలు ప్రచురితమయిన పత్రికల తేదులు తెలియజేయండి. లేదా మీదగ్గర ఉండి, అవి పంపినట్లయితే 'మెనీ థ్యాంక్స్'తో బాటు తిరిగి పంపుతాను. అభినందనలు, కృతజ్ఞతలతో పరిచయమయిన ఈ స్నేహం 'కలం స్నేహం' గా రూపొందిద్దామని నా అభిలాష. అందుకు మీరూ అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. 'రచయిత్రి' తో కలం స్నేహం చెయ్యాలని నాకు చాలాకాలంగా అభిలాష ఉంది. అది మీ ద్వారా తీరుతుందన్న ఆశతో మీకీ విధంగా ఉత్తరం వ్రాస్తున్నాను. ఇప్పటికి మీకు నాపేరు పరిచితమే. ఇక పోతే ప్రస్తుతం ఇక్కడ చేస్తున్న రాచకార్యం—ఉస్మానియా మెడికల్ కాలేజీలో మెడిసన్ ఆఖరి సంవత్సరం చదువుతున్నాను. ఉంటున్నది హాస్టలులోనే... హాబీలంటూ ప్రత్యేకంగా ఏమీ లేకపోయినప్పటికీ కొన్నింటిలో కాస్త సరదా మాత్రం ఉంది. ఫోటోగ్రఫీ అంటే నాకు చాలా ఇష్టం. తీరిక దొరికినప్పుడెల్లా కెమేరా పుచ్చుకొని ఏ పార్కులోనికో, టాంక్ బండ్ మీదకో, తప్పితే మరే సుందర నందన ప్రదేశాలకో పరుగెడుతుంటాను.

సాహితీ ప్రపంచంలో నాకున్న పరిచయం చాలా తక్కువ. అలాగని, బొత్తిగా లేదనుకొనేరు సుమా! మీతో ఈ స్నేహం ప్రారంభించినప్పటినుండీ, అది కూడా వృద్ధి చేసుకొనడానికి ప్రయత్నిస్తున్నానంటే మీరు నమ్మాలి.

కాని ఈ మెడిసన్ కోర్సులో ఎప్పుడూ తీరికంటూ ఉండదు. పగలు, రాత్రీ బిజీగానే ఉంటుంది మా గొడవ. చాలామంది, డాక్టరుకోర్సు చదవడం [illegible]ంలో ఒక అదృష్టమని అనుకొంటూ ఉంటారు. కాని నిజంగా ఇది చదివేవాళ్లకు తెలుస్తుంది మెడిసన్ చదవటం ఎంత కష్టసాధ్యమయిందో. ఒక అరగంట వేస్టు చేస్తే, యువతల బోలెడంత వర్కు మిగిలిపోతుంది. ఎప్పుడెప్పుడు ఈ అయిదేళ్లకాలం గడిచిపోతుందా అని అహర్నిశలు లెక్కబెడుతూ ఉంటామంటే నమ్మండి.

అయినా, ఒక్కొక్కప్పుడు, ఇందులోని ఆనందం, మనస్సు తృప్తి మరెందులోనూ రావేమోనని కూడా తోస్తుంది. జీవితగమనంలో ఆఖరి మైలురాయి చేరుకోబోతున్న మనిషిని కూడ అతని గమనాన్ని మరికొంతదూరం పొడిగించడానికి చేసే ప్రయత్నాలు, బాధ తట్టుకోలేక, రక్షించే భారం మీదేనని కండ్లతో వ్యక్తంచేసే రోగుల జాలి చూపులు, ఇచ్చిన మందు వలన బాధోపశమనం పొంది, తృప్తిగా శ్వాస పీల్చుతూ కృతజ్ఞతను చిరునవ్వుతో చూపుల ద్వారా తెలిపే పేషెంట్ల ముఖాలు—ఇవన్నీ చూస్తూంటే మానవ జీవితాన్ని గడుపుతున్నందుకు సార్థకత పొందుతున్నామన్న తృప్తి కలుగుతుంది.

ఏమి టేమిటో వ్రాసి మిమ్మల్ని 'బోర్' కొడుతున్నాను కదూ! క్షమించండి! హృదయంలోని మాట మీకు వ్రాయాలనిపించింది.

మీ అభిరుచులు, అభిప్రాయాలు మొదలయిన వివరాలతో వెంటనే జవాబు ఇవ్వగలరని ఆశిస్తున్నాను.

మీ జవాబుకై ఎదురుచూచే, మీ మిత్రుడు

"మధుమూర్తి".

*　*

విజయవాడ,

శ్రీ మధుమూర్తిగారికి— 20—8—63.

నమస్తే!

మీరు గతవారం వ్రాసిన ఉత్తరం చేరింది. వెంటనే జవాబివ్వలేకపోయినందుకు మరేం అనుకోకండి. జవాబుకు ఎదురుచూస్తూంటారని అనుకొన్నాను కాని, కొన్ని కారణాంతరాలవలన వెంటనే జవాబివ్వడం కుదరలేదు. క్షమింపకోరుతాను.

మన పరిచయాన్ని 'కలం స్నేహం' గా కొనసాగిద్దామని తెలియజేశారు. ఈ విషయంలో నాకేమీ అభ్యంతరంలేదు కాని, ఒక్క విషయం చెప్పదలచుకొన్నాను. ఏమిటంటే కలం స్నేహాన్ని గూర్చి నా కంతగా సదభిప్రాయం లేదు. బహుశా నా యీ అభిప్రాయం మీకు నచ్చకపోవచ్చు. మొదట ప్రతి ఒక్కరూ కలం స్నేహం అనగానే ఏదో సర్వమానవ సోదరత్వంలాంటి అభిప్రాయాలూ, సువిశాల హృదయాలూ వెల్లడిస్తారు. కాని స్త్రీ కూడా తనూ అభిలషించి జవాబులు వ్రాయడం మొదలెట్టేసరికి ఆ తర్వాత వచ్చే ఉత్తరాలలో మెల్లిగా ప్రేమ వ్యవహారాలు పుట్టుకొస్తాయి. ఇది మామూలుగా జరిగే విషయమే. కాదంటారా? నిజంగా, సహృదయంతో ఒకరి కొకరు ఉత్తరాలు వ్రాసుకొనే పక్షంలో కలం స్నేహాన్ని చేయడం నాకూ ఇష్టమే.

మీరు డాక్టరు కోర్సు చదువుతున్నారని వ్రాశారు. నాకు వైద్యవృత్తి అంటే మనఃపూర్వకమైన గౌరవం ఉంది. ఎందుచేతంటే, నిత్యజీవితంలో తోటి మానవులకు సహాయంచేసే అవకాశం డాక్టర్లకు ప్రతి క్షణమూ వస్తూనే ఉంటుంది, అయితే వారి విషయం మనసులో ఉంచుకుంటే తప్ప. అలాకాక, జీవించడం కేవలం డబ్బు గడించాడానికి మాత్రమేనని అవసానదశలో నున్న రోగుల ప్రాణాలతో మొదట ఫీజుకై పోరాడే డాక్టర్లున్నకూడా ఉన్నారంటే ఆశ్చర్యపడనక్కరలేదు. మీ వృత్తిని కించపరుస్తున్నానని మరోవిధంగా భావించకండి. ఉన్న విషయం వ్రాస్తున్నాను.

నేను ఇక్కడ ఆర్ట్సు కాలేజీలో అసిస్టెంటు లెక్చరర్‌గా ఉంటున్నాను. ఇక్కడికి వచ్చికూడా దాదాపు సంవత్సరంపైగా అవుతోంది. నాకు తీరిక దొరికిన సమయంలో చేతికందిన పుస్తకం చదువుతూ కూర్చొంటాను. అదే నా హాబీ. ఒక్కొక్కప్పుడు భోజనంచేసే వేళలలోకూడా నాకా విషయమే గుర్తుండదు. మంచి నవల చదివితే విందు భోంచేసినంత తృప్తి కలుగుతుంది. నాకు అన్నిటిలో నచ్చినది 'శరత్' సాహిత్యం. వీలుంటే శరత్ నవలలు చదవడానికి ప్రయత్నించండి.

'భాగ్యనగరం' చూడాలని మనసులో చాలా రోజులుగా కోరికవుంది. కాని ఎప్పటికప్పుడు వీలుపడడంలేదు. హైదరాబాద్ విశేషాలు, మీ కాలేజీ కబుర్లు తెలియజేయండి.

ఇక ఉంటాను.

నమస్తే!

"సుధారాణి."

*　*　*

హైదరాబాదు,

1—9—63.

కుమారి సుధారాణీగారూ!

మీ ఉత్తరం చేరింది. నెల మొదటి వారంలో ఇంటినుండి వచ్చే మనియార్డరుకంటే ఎక్కువ ఆతృతతో మీ జవాబుకై ఎదురుచూచానని వ్రాస్తే, 'అది నేను నమ్మలేను' అని వ్రాస్తారేమో మీరు! కాని ఇదిమాత్రం అక్షరాలా సత్యం. కలం స్నేహాన్ని అంగీకరిస్తూ వ్రాసిన మీ జవాబు చూచి చాలా సంతోషించాను.

హైదరాబాదు విశేషాలు తెలియజేయమని వ్రాశారు. 'భాగ్యనగరం' చూడదగిన పట్టణమే. హిందూ ముస్లిముల సమైక్యతకు నిదర్శనంగా చూపించవచ్చునిక్కడ. రెండు రకాల మతాలవారి అలవాట్లు, సంస్కృతి కనబడుతుంటాయి. అయిదేండ్లక్రితం ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తొలి రోజులనాటి హైదరాబాదుకూ, ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. కాని ఈనాటికీ మనం చదివి అర్థంచేసుకోలేని కొన్ని తెలుగు బోర్డులు కన్పిస్తాయి. వాటిపై ఉండే లిపి తెలుగుదేకాని, ఆ పదాలు డిక్షనరీలో సైతం కన్పించవు.

ఇక్కడి విశేషాలలో ముఖ్యమయింది— బహుశా మీకు తెలిసేవుంటుంది. 'సాలార్‌జంగ్ మ్యూజియం' ప్రపంచంలోని పెద్ద మ్యూజియమ్స్‌లో ఒకటైన దీనిని చూచేందుకు దేశ దేశాంతరాలనుండి ప్రజలు ఇక్కడికి రావడం, మనకు గర్వకారణం. ఇందులోని ప్రతి వస్తువును సావకాశంగా, క్షుణ్ణంగా చూడాలంటే కనీసం ఒకవారం రోజుల టైము పడుతుందంటే ఆశ్చర్యమేమీలేదు.

పచ్చటి లాన్సు, చక్కటి పూల మొక్కలతో కన్నుల పండువగా కన్పించే పబ్లిక్ గార్డెన్సు, రోజూ సాయంత్రమయేసరికి రకరకాల జంటలతో, నిండి, మదరాసు మెరినాబీచ్‌ని గుర్తుకుతెచ్చే హుస్సేన్ సాగర్ టాంక్‌బండ్— ఇవి హైదరాబాద్‌కు ప్రత్యేక ఆకర్షణలు. ముక్కోటి ఆంధ్రుల రాజధాని

# వూహించని నిజాలు

భాగ్యనగరం' ఇంకా రోజు రోజుకి క్రొత్త రంగులు సంతరించుకొనడానికి ప్రయత్నంచేస్తున్నది.

హైదరాబాదును గూర్చి వ్రాస్తున్నప్పుడు మరో ముఖ్యవిషయం మరిపోకుండా వ్రాయవలసి ఉంది. అదేమిటంటే ఇక్కడి సిటీ బస్సుల ప్రయాణం. బస్సు వచ్చేంతవరకు, తాపీగా ఏర్పడిన 'క్యూ' బస్సువచ్చేసరికి హఠాత్తుగా చెల్లాచెదరవు తుంది. దిగేవారికి దారినివ్వమనిగాని, ఒకరినొకరు తోసుకోకుండా మెల్లిగా ఎక్కమనిగాని చెప్పే ఉదారత్వం కనబర్చరు కండక్టర్లు. ఆ ముష్టి యుద్ధంలో జయించి, లోనికి పోగలిగిన కండబలం ఉన్నవాళ్లు మాత్రమే, చివరకు ఒళ్లు హూనమయి బస్సులో ఎక్కగలుగుతారు. ఇక బస్సులంటారా ? పొరబాటుగానైనా బస్సు ఎక్కబోయేముందు, ఇంజన్‌వైపు చూచామంటే బస్సెక్కడానికి ధైర్యంచాలదు. సగం తెరచిన ఉంచిన బోనెట్‌లో నుండి, డబడబమని మిల్లుగొట్టంకన్నా మించిన చప్పుడు,— టర్మినస్‌లోనయినా ఇంజన్ ఆపుచేసే అవసరం ఉండదు. ఎందుచేతనంటే, ఈ ఇంజన్లు ఆపుచేస్తే తిరిగి స్టార్టు అవుతాయన్న నమ్మకం ఉండదు. కాని ఇప్పుడిప్పుడే ప్రవేశపెడుతున్న 'డబుల్ డెక్కర్లు' సౌకర్యంగానే ఉన్నాయికాని ఉన్నవి చాలా తక్కువ.

హైదరాబాదు చూడాలని చాలా రోజులుగా మనసులో ఉందని వ్రాశారు. ఎలాగో వీలు చూచుకుని ఓ ట్రిప్ ప్రయత్నించండి. మిమ్ము లను హృదయపూర్వకంగా మీ ఈ స్నేహితుడు ఆహ్వానిస్తున్నాడు.

ఇప్పటికే ఉత్తరం పెద్దదయిపోయింది· కాబట్టి కాలేజి కబుర్లు మరో ఉత్తరంలో వ్రాస్తాను.

మీరు మరలా కథానికలేమయినా వ్రాశారా? శరత్ సాహిత్యం చదివేందుకు ప్రయత్నిస్తున్నాను.

మీ జవాబుకై ఎదురుచూస్తూ

మీ మిత్రుడు
"మధుమూర్తి."

* * *

విజయవాడ,
12—9—63.

శ్రీ మధుమూర్తిగారికి—

వెరీసారీ ఫార్ లేట్ రిప్లయింగ్. అనుకోకుండా ఆలస్యమయిపోయింది. హైదరాబాదును గూర్చి వ్రాసిన మీ వర్ణన చాలా బాగుంది. సాహిత్యంలో పరిచయం తక్కువని వ్రాశారుకానీ, ఈ విమర్శ చూస్తే ఏ జర్నలిస్టో వ్రాసినలాగుంది.

మీ ఆహ్వానానికి చాలా థాంక్స్. ఎప్పుడో వీలుచూచుకుని ఓసారి రావడానికి తప్పక ప్రయ త్నిస్తాను.

ఏమిటో ! లైఫ్ బోర్‌గా ఉందండి ఇక్కడ. తెల్లవారింది మొదలు నిదురించేవరకు ప్రతిదీ మెకానికల్‌గా జరిగిపోతూవుండే తప్ప ఆశక్తి ఏమీ కనిపించడంలేదు. అందుకు ఒక ముఖ్య కారణం, విజయవాడ, ఇటు 'కాస్మోపాలిటన్ సిటీ'గా కాని, లేక అటు చిన్న బస్తీగాకాని కాక అంతర్మధ్యంగా ఉండటమేనని తోస్తుంది.

ఎందుకో ! ఏమీ తోచనపుడు 'ఈ జీవితానికి అర్థం ఏమిటో? అంతు తెలియని ఈ గమనానికి గమ్యస్థానమేది? అన్న ప్రశ్న నాకు తెలియ కుండానే వేధిస్తుంది. యుగయుగాలనుండీ తర తరాల మానవుడి అంతర్యాన్ని ఈ ప్రశ్న బాధి స్తూనే ఉంది. కానీ చిత్రమేమిటంటే ఈ ప్రశ్న నాటికీ నేటికీ అలాగే ఉంది. ఎంతోమంది వేదాం తులు, తాత్వికులు, సైంటిస్టులు ఈ ప్రశ్న కర్థం ఏమిటో సాధిద్దామని ప్రయత్నంచేసారు....... చేస్తున్నారు..........కాని జవాబు ఇంకా దొరికి నట్లు లేదు.......బహుశా దొరకదేమోకూడా? అని అనిపిస్తున్నది నాకు ! ఏమిటో వేదాంతం అని నవ్వుకొంటున్నారు కదూ !

ఇప్పుడే శరత్ 'బడదీదీ' పూర్తిచేశాను. ఇది వరకొకసారి చదివినా, మరలా చదవాలనిపించింది. శరత్ సృష్టించిన "మాధవి" పాత్ర నాకెంతో ఇష్టమైంది. పుస్తకం పూర్తయేసరికి ఆవిడపై జాలితో రెండు వేడికన్నీటి బొట్లు ఆఖరి పేజీపై పడక తప్పవు. జీవితంలో మాధుర్యమంటే ఏమిటో చవిచూచే యవ్వనపు తొలిరోజులు ఆరంభమయేసరికి, ఆనందం అనుభవించే అవకాశం శాశ్వతంగా త్రుంచివేసింది విధి. మోడువారిన ఆమె జీవిత పథం 'సురేన్' ప్రవేశంతో ఓ మలుపు తిరిగింది. నిర్వికారుడైన సురేన్‌లోకూడా ప్రేమను సృష్టించగలిగిన ప్రేమైకమూర్తి 'మాధవి' కాని కనీసం నోరు తెరచి, ఆప్యాయంగా మాట్లాడటానికి గూడా అడ్డువచ్చే యింటి ఆచా రాలు, సంఘపు కట్టుబాట్లు— వీటి మధ్య ఆ లేతస్త్రీ హృదయం ఎంత బాధపడి ఉంటుందో కళ్లకు కట్టేటట్లు వ్రాయగలిగాడు శరత్ బాబు. వెల్లడిచేసుకోనోచని ప్రేమను హృద యంలో దాచుకుని, అనుక్షణం క్షోభచెందేకంటే, ప్రేమ కడ్డులేని పరలోకంలో ఒకటిగా కలుసు కొనడం మేలని, నవలాంతంలో ఆ మూగ ప్రేమికు లిరువురికీ మరణం కల్పించి, మరో లోకంలోనయినా ఐక్యమయే అవకాశం కల్పించాడు శరత్.

మీరు 'బడదీదీ' చదివారా? లేకుంటే చదవ డానికి ప్రయత్నించండి !

ఏదో వ్రాద్దామనుకున్నా, ఎందుకో ఈ వేళ, మనసు చాలా బరువుగా ఉంది, కలం ముందుకు సాగడంలేదు.

మీ హాస్పిటల్ విశేషాలు, కాలేజీ కబుర్లు వ్రాయండి.


ఉంటాను.
నమస్తే !
"మధూరాణి."

* * *

హైదరాబాదు,
21—9—63.

కుమారి మధూరాణీ !

మీ ఉత్తరం చేరింది. శరత్ 'బడదీదీ'పై మీరు వ్రాసిన విమర్శ చదివిన తరువాత, ఆ పుస్త కానికై ప్రయత్నించి, తెచ్చి, చదివాను. మీరన్నట్లు, పాఠకుల సానుభూతి చూరగొనేలా హృదయ రమ్యంగా చిత్రించబడింది 'మాధవి' పాత్ర. "మాధవి"పై మీరు చూపిన జాలి, మీరు వ్రాసిన తీరు చూచేసరికి, మనస్సులో ఏదో మూల ఒక్క క్షణం ఓ చిన్న అనుమానం కెలుక్కుమంది,




"నన్ను విజయవాడలో రైలెక్కించావే, మళ్లీ నేను దిగేలోపల నువ్విక్కడికెలా వచ్చేశావ్?"
"నడిచే వచ్చేశానండి."

కాని అది భ్రమ అని, ఆ మరుక్షణమే తెలుసుకున్నాను.

రెండు రోజుల క్రితం హాస్పిటలులో మా వార్డులో ఓ సంఘటన జరిగింది. దానినిగూర్చి ఆ రోజే మీకు వ్రాయాలనుకొన్నాను. మొన్నటి దినం అర్ధరాత్రి, సుమారు పద్దెనిమిది— ఇరవై సం.లు వయస్సున్న 'అనూరాధ' అని ఓ అమ్మాయి చాలా ప్రాణాపాయ స్థితిలో చేర్చబడింది. వార్డులో చేర్చేటపుడు స్పృహకూడా లేదు. అసలు కేసేమి టంటే— ఆ అమ్మాయి ఎదురింటి కాలేజి అబ్బాయి చూపిన 'ప్రేమ' అనే మోహంలోపడి, తత్ఫలితంగా గర్భవతి అయింది. ఇక ఆ పరిస్థితిలో తనను వివాహం చేసుకోమని బ్రతిమాలగా, నిర్దాక్షిణ్యంగా తిరస్కరించి, అడ్రసులేకుండా పరారు అయ్యాడు ఆ ప్రబుద్ధుడు పాపం! గత్యంతరంలేక విషంతీసుకుని ఆత్మహత్యా ప్రయత్నంచేసింది అమ్మాయి. ఎలాగో తల్లితండ్రులా విషయం కనుక్కొని హాస్పిటలుకు చేర్పించారు. మధ్యమధ్యలో స్పృహ వచ్చినపుడు 'కుమార్'! అని కలవరించేది. ఆవిడ బ్రతుకు అన్యాయంచేసిన ఆ వ్యక్తిని తల్లితండ్రులు నిందిస్తూంటే, అట్టి పరిస్థితిలోకూడా 'అతడినేమీ అనవలదని, తప్పు తనదేనని' అతడి తరఫున వేడుకునేది. ఎంత ప్రయత్నించినా, ప్రాణం పోయడం మానవ మాత్రులైన డాక్టర్ల చేతుల్లోలేదని విధి మరోమారు నిరూపించింది. అతడిపేరు అస్పష్టంగా కలవరిస్తూ, కన్నుమూసింది, చివరకు ఆ అభాగ్యురాలు అక్కడే వుండి అదంతా చూస్తున్న నాకు చాలా ఆశ్చర్యంవేసింది సుధారాణీ!

తన నూరేళ్ళ జీవితాన్ని భగ్నంచేసి, ప్రేమించి, మోసగించిన ప్రియుడిని ఇతరులు నిందిస్తూంటే విని సహించలేకపోయిందా స్త్రీ హృదయం. ఒకప్పుడు తన హృదయాన్ని దోచుకుని, తనలో ప్రేమ జ్యోతిని వెలిగించి, ఆనంద పారవశ్యంలో మధుర మధుర స్వర్గలోకాల్లో సాగిపోయేలా చూపిన తన ప్రియుడు, తనవాడు కానివాడై దయా విహీనంగా కాలదన్నినా, అంతర్యంలో అతడిపైగల ప్రేమ ఇంకా చావలేదు ఆ నారీ హృదయంలో.

ఒకనాడు నేనూ అలాగే అనుకున్నాను సుధారాణీ! ఆడవారి అంతర్యం కరుణాపూరితమని, వాడిపోతున్న బ్రతుకును స్నేహం నవరసభరితం చేయగలదని తలచాను. అలా అనుకొనే నా హృదయాన్ని 'సుజాత'కు అంకితమిచ్చాను. ఆవిడ సహచర్యలు తప్ప ఈ విశాల విశ్వంలో ఆనందం ఇవ్వగలిగింది ఏదేమీ లేదని భావించాను. ఆమె తోడిదే లోకం అని భ్రమపడ్డాను.

'నిన్ను ఏనాడూ మరువలేను సుధా! జన్మ జన్మలకైనా నీవే నా హృదయేశుడు కావాలని కోరుకొంటున్నాను' అని తీయని పలుకులు పలికిన సుజాత ఒకనాడు. కన్నీటితో, 'మర్చిపో! సుధా! విధి నాకు అనుకూలించలేదు. నేను నిస్సహాయురాలిని. నన్ను వదలి జీవించలేవని తెలుసు. కానీ చేయగలిగింది, చేసి మనగలిగింది ఏమీలేదు. నన్ను మరిచిపో! సుధా!' అనిచెప్పి, ఆ విఘాతం నుండి తేరుకుని చూసేసరికి మాయమయింది నా సుజాత......కాదు......కాదు......సుజాత.

"నీవులేని ఈ బ్రతుకు అనవసరం" అని పలికిన సుజాత ఈ మాటలు ఎలా అనగలిగిందో అర్థం కాలేదు. ప్రకారాంతరంగా నా జీవన యానంలో ప్రవేశించి, నా హృదయాన్ని దోచుకొని, చివరకు నా గమనాన్ని లక్ష్య విహీనంగాచేసి మాయమయిన ఆ స్త్రీని ఎలా మర్చిపోగలను సుధారాణీ!

మరచిపోదామని ఎంతో ప్రయత్నించాను. కాని నిర్వీర్యపడలేదు. అయినా చేయగలిగిందేమీలేక గనుక, ఇలా దారితప్పిన పాంథుడిలా, [illegible] వేస్తున్నాను భగ్న జీవితాన్ని.

నా బాధలో పాలుపంచుకుని, నన్ను బాధా రహితుడిగా చేయగలిగిన వ్యక్తి ఇక నా జీవితంలో


# పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలుపెరిగి, వ్రేళ్ళుపాతుకుపోయి పాదములు నేలపై బెట్టలేక రాళ్ళుతగిలిన త్రుళ్ళిపడు వారు పైపూతగావాడిన వ్రేళ్ళతోసహామాయంచేయ గల సంజీవి. వెల పోస్టుఖర్చులతో రు.4—25న.పై.

కొక్కోకము చిత్రపటములు గలది. రు. 1—50
దాంపత్య రహస్యములు ... రు. 3—00
తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4—50

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో.
3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు—1.



పాకెట్ ప్రెస్



పేర్లు, చిరునామాలు, ఉత్తరాలు, లేబెల్సు వగైరాలను దీని సహాయంతో ఇంట్లోనే చక్కగా ముద్రించుకొనవచ్చును. నెం. 1. రు. 2—75 లు. నెం.2. రు. 3-50లు. నెం.3. రు. 4-25 పై. స్పెషల్ రు. 5—50 లు. అత్యుత్తమమైనది. రు. 7—75లు. పోస్టేజి రు.1—95.
AMERICAN STORE (BB-96)
265/12/1/C,
Gopal Lal Thakur Road, Calcutta-36.



## కాల్గేట్ బేబీ పౌడరు
## ఉత్కృష్టమైనది...మరియు ఇపుడు పెద్ద డబ్బాలో కూడా




ఎక్కువ పౌడరు • తక్కువ ఖర్చు

అటెన్ని పడరేమో ? మీజాలౌలాకాకి, ప్రేమించిన వ్యక్తి కోసం, ఇంత ఆత్మార్పణమైన వ్యక్తిని చూసే సరికి నాలో పాత గాయం మళ్లీ రేగింది......

ఓ! అయామ్ సారీ! మీరేదో సరదాగా కాలేజి కబుర్లు వ్రాయమంటే, ఏమిటో స్వంత గొడవ వ్రాసేశాను. ఈ పాటికి మీకు చదవలేక తల నొప్పి వచ్చివుంటే, క్షమించి, ఓ 'సారిడన్' వేసుకుని కాఫీ త్రాగండి.

మరో చిన్న కోరిక! మీరు అన్యథా భావించక పోతే దయచేసి మీ ఫోటో పంపమని కోరుతున్నాను. నిస్సారంగా బ్రతుకుగడిపే నాలో చైతన్యం కల్గించిన మీ మూర్తిని చూడాలని ఉంది. పంపుతారు కదూ!

మీ జవాబుకూ, ఫోటోకు ఎదురుచూస్తూ,

మీ మిత్రుడు

"మధుమూర్తి"

* * *

విజయవాడ,

2—10—63.

శ్రీ మధుమూర్తిగారికి—

నమస్తే! మీ ఉత్తరం నాకు చాలా బాధ కలిగించిందంటే నమ్మండి. జీవితమంటే ఏమిటో ఎరగకుండానే ఈ ప్రపంచంనుండి ప్రయాణించి, జారుకున్న అభాగ్యురాలు అనూరాధపై జాలి కల్గింది. కాని అంతకంటే విషాదపూరితమయిన మీ గత చరిత్ర చదివిన తరువాత మీపై హృదయంతో నిండైన సానుభూతి నెలకొనింది. తమాషాగా ఎదుటివారిని నవ్వించేలా ఉత్తరాలు వ్రాసే మీలో అంత విషాదం దాగుందని ఆశ్చర్య పోయాను. జీవితంలో మరీ అంతగా నిరుత్సాహ పడకండి! పడినా మనం చేయగలిగిందేమీ లేదు కదా!

మోడైన మీ జీవనలత తిరిగి ఏనాడో చిగురింపకపోదు. మేఘావృతమైన మీ జీవితా కాశం మరలా ఏ మధుర క్షణాన్నో నైర్మల్యం కాకమానదు. కాబట్టి ఆ ఆశతోనే జీవించండి. జీవితంలో ఏదో ఆశ, కోరిక లేనినాడు ఈ జీవన రథం ముందుకు సాగదు.

మనసారా మిమ్మ ప్రేమించి, మీరే లోక మని భావించిన ఆ ప్రేమమూర్తి, పరిస్థితులెంత బలవంతంచేసి ఉండకపోతే, హృదయాన్ని బలి పెట్టి ఉంటుందో ఆలోచించండి. మీతో తనను మరిచిపొమ్మని చెప్పగలిగింది కానీ ఈ నాటికికూడా ఆమె అంతర్యంలో మీ మూర్తి చెరగని ముద్రగా కన్పిస్తుంది. స్త్రీ హృదయం పాషాణమని మీరు అనుకోవడం పొరబాటు. అందులోనూ ప్రేమించిన వారి విషయంలో.

నిస్సారంగా బ్రతుకు వెళ్లదీసే మీలో చైత న్యం కల్గించిన నా మూర్తిని చూడాలని ఉందని వ్రాశారు. కాని మీరలా అనుకోవడం పొరబాటే మోనని తలుస్తున్నాను. నిజంగా, అలా అయితే నేను చాలా అదృష్టవంతురాలినని అనుకోవలసి వస్తుంది. మీ హృదయం విప్పి, నా ముందుంచిన తర్వాత, స్వవిషయాన్నికూడా మీతో చెప్పడం సమంజసం అని భావిస్తున్నాను.

నేను ఈ విశాల విశ్వంలో ఏకాకిని.......... మధుమూర్తిగారూ! ఏకాకిని......చిన్నతనంనుండీ

# ఊహించని నిజాలు

ఎన్ని రకాల కష్టాలనుభవించవచ్చునో, అన్నీ చవి చూచాను. ఊహ తెలిసిన నాటినుండీ సవతి తల్లి చేతులలో పెరిగాను. రోడ్లో అడుక్కునే భిక్షగాళ్లు నా నలుగురమ్మలు ఎక్కువగా పెట్టిన నాడు కడుపునిండా తినగలరేమోకాని, నేను మాత్రం ఆ రోజుల్లో తృప్తిగా భోంచేసి ఎరుగనన్నమాట మొదటిసారిగా మీతో చెపుతున్నాను. ఈ ఒక్క ఉదాహరణ చాలు! నేనెలాంటి పెంపకంలో పెరిగి పెద్దదానినయానో ఊహించుకోడానికి! మాపిన్ని మాట కెదురుచెప్పే ధైర్యంలేక, నన్నుచూసి చాటుగా కండ్లు తడిచేసుకునేవాడు మా నాన్న. స్కూల్ ఫైనల్ చదువుతుండగా, అంటే పదమూడు పద్నాలుగేండ్ల వయస్సున్నప్పుడు, నాకు తెలియ కుండానే, నా ఇష్టాయిష్టాలు లెక్కచేయకుండానే నా వివాహం జరిపించారు. లోకమంటే ఏమిటో పూర్తిగా తెలియకపోయినా, జీవితమంటే ఇది కాబోలునని ఊహించుకునే జ్ఞానం అప్పు డప్పుడే ప్రవేశించే వయస్సు అది. అప్పటికి రెండు వివాహాలయి, కళత్రాలను పోగొట్టుకున్న మూమారు

---

డాక్టర్ : ఏదీ ఆఁ! అని నోరు తెరవండీ!

సేట్ : అబ్బే! నేను పరీక్ష చేయించుకోటానికి రాలేదండీ! మీ రివ్వాల్సిన బాకీ వసూలుకు వచ్చాను.

డాక్టర్ : ఆ!?!

ఎం. రాంమోహన్ (తెనాలి)

---

యాభై ఏండ్లున్న బాలకుమారుడు నాకు తాళి కూర్చబడిన భర్త. పరాయి సంబంధమయితే వేలకు వేలు కట్నాలు పోసి, పెండ్లి చేయవలసివస్తుందని, తనకు దూరపు బంధువయిన అతనికిచ్చి ముడి పెట్టింది మా పిన్ని. కాని నా స్కూల్ ఫైనల్ పూర్తయేలోగానే, హఠాత్తుగా ఓ రోజు, ఇహ లోకం చాలించాడు నా భర్త అనబడే 'అతడు'. తరు వాత కార్యక్రమం యథాతథంగా జరిగిపోయింది. అప్పట్లో జరుగుతున్న దేమిటో నాకు అంతగా బాధ కల్గించలేదు. కాని కాలంగడచి వయసు వచ్చే సరికి నాకు జరిగిన అన్యాయమేమిటో తెలిసి వచ్చింది. నాన్నగారుమాత్రం నన్ను చూచి చాలా క్రుంగిపోయారు. నా భవిష్యత్తు గూర్చి ఆలోచించి మా పిన్నితో గట్టిగావాదించి, నన్ను కాలేజీలో చేర్పించి చదివించారు. కనీసం ఆ అదృష్టంకూడా లేకుంటే, నాజీవనపథం ఏ విధంగా ఉండేదో ఊహించు కుంటేనే భయంవేస్తుంది. నాకు!

వివాహమంటే ఏమిటో తెలియని వయసులో వివాహమయింది. భర్త అంటే ఏమిటో తెలుసుకోక ముందే, యుక్తవయసు రాకముందే 'విధవ' నయ్యాను. జీవితంలో ఆనందం అనుభవించటానికి నలుగురిలాగా బ్రతకడానికిగాని నేను అనర్హురాలినని

విధిఘోరం నా మీద ముద్రవేసింది. నిజంగా నేనర్హు రాలినా? కాదా? అన్న విచక్షణ అవసరంలేదు ఈ లోకానికి.......బండబారిన నా హృదయం తెచ్చి పోయింది. నేనే విధంగా విధవనో, ఆనందాన్ని కనర్హు రాలినో చూపమని విరుచుపడ్డాను. తత్ఫలితంగా బొట్టూ, కాటుక పెట్టుకుని తలలో పూలు ముడిచాను. లోకం నవ్వుతుందని పిన్ని నన్ను చాలా హింసించింది. ఇంట్లో వేలుచూపితే బయట కాలు చూపుతారన్నట్టు ఇంట్లోని మనుషులే నన్నర్థం చేసుకోలేక పరిహసిస్తే ఇక లోకం ఊరు కొంటుందా? నానారకాల దుయ్యబట్టింది. కాని నేను లక్ష్యపెట్టలేదు. కన్యగానే ఉన్న నేను 'విధవ'నే మాత్రం కాదని వాదించాను......ఎలా గైతేనేం నా పట్టుదల, నాన్న ప్రోత్సాహంవలన ఎం.ఏ.లో చేరి పూర్తిచేశాను. కాని ఎంతో కష్టపడి కష్టనిష్ఠూరాలకు, నిందలకు, బాధలకు నోర్చి, చది వించిన నాన్న నా చదువు అయిపోవడంలోనే, హఠా త్తుగా ఓ రోజు కన్నుమూశారు. ఇక ఆ తర్వాత ఆ ఇంట్లో ఉండ బుద్ధెయ్యలేదు నాకు. పేపర్లో చూచిన ఒక అడ్వర్టైజ్‌మెంట్‌కు అప్లై చేశాన్నా. కొనం. ఇక్కడి ఆర్ట్సు కాలేజిలో అసిస్టెంటు లెక్చ రరుగా పోస్టుచేశారు. దాదాపు సంవత్సరంనుండీ ఇక్కడే ఉంటున్నాను.

మీరు చెప్పండి మధుమూర్తిగారూ! నేను చేసిన పని సమంజసమైనదో, కాదో? ఈ విశాల జగతిలో 'నా' అని చెప్పుకొనేవారు ఎవరూలేని నిస్సహాయురాలిని నేను. సుఖానికీ, దుఃఖానికీ నాతో పాలుపంచుకొనేవారు లేరు. గతాన్నిగూర్చి ఆలో చిస్తుంటే, ఒక్కోసారి బ్రతుకుపై విసుగేస్తుంది. భయం పుడుతుందికూడా!

ఆకలిలో ఉన్నవాడే ఆకలి బాధను గుర్తించ గలడన్నట్టు, బాధలతో నిండిన నేను మీ హృదయా వేదనను అర్థంచేసుకొనగలిగాను.........అయినా బాధపడి మనం చేయగలిగిందేమీ లేదు కనుక అను క్షణం చింతించకండి!

దారితప్పిన బాటసారిలా జీవనయానం సాగించే మీలో వ్యథిత హృదయనైన నేను చలనం కలి గించానని మీరు వ్రాసింది చూచి ఆశ్చర్యపోయాను. ఆశ్చర్యమేకాదు. ఎంతో సంతసించాను కూడా.

నా ఫోటో చూడాలని ఆతృతగాఉందని వ్రాశారు. ఇందుతోబాటు నా ఫోటోను పంపుతున్నాను. ఫోటో చూచి, నన్నుగూర్చి మీ అభిప్రాయమేమిటో వ్రాస్తారు కదూ! ఈ ఉత్తరం చేరిన తరువాత జవాబుతోబాటు, మీ ఫోటోకూడా తప్పక పంప గలరని ఆశిస్తున్నాను.

ఇక ఉంటాను.

నమస్తే!

"మధురాణి".

హైదరాబాదు,

9—10—63.

డియర్ మధురాణీ!

సాహసించి, ఇలా సంబోధిస్తున్నందుకు అన్యథా తలచరని భావిస్తున్నాను. మీరు వ్రాసిన విష యాలు సాంతంగా పరిశీలించి, మీరు పొందిన క్షోభ ఎటువంటిదో తెల్చుకొన్నప్పుడు నిజంగా నా హృదయం తపించింది. మనం ఇరువురం

జీవితంలో విధిచేత మోసగించబడిన వాళ్లం.

మీతో ఈ స్నేహం అభివృద్ధి అవుతున్నకొలదీ నా మదిలో మిమ్మల్ని చూడాలన్న కోరిక మరింతగా హెచ్చుతోంది. బాధాపూరితమయిన మీ హృదయంతో నా మనసు ఏమేమో మాట్లాడాలని వువ్విళ్లూరుతోంది. మిమ్మల్ని చూడకపోయినా మీ రూపం నా కండ్ల ఎదుటే నిల్చినట్లు వూహించుకుంటున్నాను. ఆ ఊహ నిజంచేసుకోవాలన్న వాంఛ బలీయంగా ఉంది. ఆ మధుర క్షణంకోసం అత్యంత ఆశతో ఎదురుచూస్తున్నాను.

రాబోయే ఆదివారం అంటే పదమూడవ తేది నాడు ఇక్కడనుండి మదరాసు వెళ్లవలసిన పని ఏర్పడింది. ఆ విషయమటుంచి, విజయవాడ మీదుగా ప్రయాణం చేయబోతున్నానన్నమాట నన్ను ప్రయాణానికి తొందర చేస్తున్నది. ఆదివారం రాత్రి ఇక్కడ బయలుదేరబోయే జి.టి. ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ బెర్తు బుక్‌చేశాను. బెర్తు నెం. 27.

నా ఈ ఉత్తరం మిమ్మల్ని ఆదివారం రాత్రి స్టేషనులో కలుసుకునేందుకు ఎదురుచూచేలా చేస్తుందని ఆశిస్తున్నాను.

'మోర్ ఇన్ పర్సన్,'
మీ "మధు".

*　　*　　*

ఉత్తరంచూచి ఆశ్చర్యపోయాడు కృష్ణమోహన్ ఉరఫ్ సుధారాణి. ఇన్నాళ్లూ ఏదో సరదాకోసం 'సుధారాణి' అన్న పేరుతో ఈ కలం స్నేహం చేశాడు కాని ఇలా ముఖాముఖి కలుసుకొనవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఊహించలేదు. అప్పట్లో తనకున్న ఉద్దేశం— 'సుధారాణి' పేరుతో రచనలు చేస్తున్నది నిజంగా స్త్రీయేనని వూహించి, ఈ కలం స్నేహం ప్రారంభించిన 'మధుమూర్తి'తో సరదాగా కొంత కాలం 'ఉత్తరామాయణం' సాగిస్తామనుకొన్నాడు. గాని, దీని పర్యవసానం ఏమిటని ఆలోచించలేదు.

పాపం ! మధుమూర్తి 'సుధారాణి'ని చూడాలని ఎంత ఆత్రుతపడుతున్నాడో, చూడబోతున్నందుకు ఎంత తహతహలాడుతున్నాడో అతని ఉత్తరంలో ప్రతి అక్షరం చెబుతోంది. రేపు సుధారాణి అన్న వ్యక్తి స్త్రీకాదని తెలిస్తే............? అసలే జీవితంలో ఇదివరకు స్త్రీచేత మోసగింపబడినవాడు. ఆ గాయంపై మళ్లీ ఇది కారం జల్లినట్లు.......

"తను విగవనీ, లోకంలో నిస్సహాయురాలిననీ కల్పించి వ్రాసినది నిజమేనని భ్రమిసి, తనకు చేయూత నిచ్చి నిలబడేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పదల్చుకొన్నాడేమో?......... సరదాకని తను చేసిన ఈ పని అవతలి వ్యక్తి హృదయంతో, అతని జీవితంతో ఆటలాడుతున్నట్లు అయింది !

...........ఆలోచించే కొలదీ కృష్ణమోహన్‌కు చాలా పశ్చాత్తాపం కలిగింది. తను చేసిన పొరబాటు తెలిసివచ్చింది..........కాని అందుకేవిధంగా మధుమూర్తిని క్షమాపణ వేడుకోవాలో తెలియడంలేదు.........పోనీ వెళ్లి కలుసుకొనడం మానేస్తే.......?....... ఊహూ ! అతడు మరింత బాధపడవచ్చు. అత్యంత ఆశతోవచ్చిన అతని హృదయం నిరాశాఘాతానికి తట్టుకోలేక పోవచ్చు ..... కాబట్టి కలుసుకొని యదార్థం చెప్పి, అతనిని క్షమించమని కోరడం కన్న చేయ గలిగింది ఏమీ లేదని చాలా బాధ పడుతూ, నిశ్చయం చేసుకొన్నాను ఆఖరికి.

*　　*　　*

ఆదివారం రానే వచ్చింది. పగలంతా అదే ఆలోచనలతోనే గడిపి వేశాడు కృష్ణ. ఎలా క్షమాపణ వేడుకోవాలో నన్నది అనేక సార్లు తనలో తాను రిహార్సు చేసుకున్నాడు.

జి. టి. వచ్చేసరికి రాత్రి మూడవుతుంది కనుక భోంచేసి, సెకండు షోకి ( పద్దెనిమిది వేల అడుగులకు పైగా పొడవున్నది సెలక్టు చేసుకొని ) వెళ్లి, అక్కడి నుండి స్టేషన్ చేరుకున్నాడు.... మూడున్నరకి — ప్లాటు ఫారాన్ని కోలాహలం చేస్తూ జి. టి. వచ్చి ఆగింది. హడావిడిగా స్లీపింగ్ కోచ్ వైపు త్వరత్వరగా అడుగులు వేసి కంపార్టుమెంటులోని కెళ్లాడు కృష్ణ. తెల్లవారు జాము అవటం మూలాన, అందరూ హాయిగా, అనేక భంగిమల్లో బెర్తులపై పడుకొని నిద్ర పోతున్నారు. బెర్తు నెంబరు చూచుకొంటూ ఇరవై యేడవ నెంబరు చేరుకొని బెర్తువైపు చూచే సరికి ఆశ్చర్యపోయాడు. అక్కడ వున్నది మధుమూర్తి కాదు కదా ! మరే పురుషమూర్తి కాదు.

దాదాపు ఇరవై సంవత్సరాలున్న అందమైన అమ్మాయి, కూర్చుని, కిటికీలోనుండి తల బయటకు పెట్టి చూస్తూ వుంది. ఎవరి కొరకో వెదుకుతున్నట్లు ఆవిడ చూపులే చెబుతున్నాయి.

" ఎక్స్‌క్యూజ్ మీ ప్లీజ్ ! " అని మెల్లిగా పలకరించాడు కృష్ణ. పలకరింపుతో వులిక్కిపడి, ఇటు చూచి, కాస్త తానూ తత్తర పడింది.

' ఏమిటి ? ' అన్నట్లు నఖశిఖ పర్యంతం ఓసారి వీక్షించిందా అమ్మాయి, పలకరించిన అబ్బాయిని.

" ఈ ట్రెయిన్‌లో ఇక్కడ 27 నెం. బెర్తుపై మా ఫ్రెండు మధుమూర్తి అన్నతను వస్తానని వ్రాశాడు. అతనిని కలుసుకొనడానికి వచ్చాను. కాని......" కొంత ఇంగ్లీషులోనూ కొంత తెలుగులోనూ కలిపి, తడబడుతూ అన్నాడు కృష్ణ.

" ఓ........ ' మధుమూర్తి ' కోసం వచ్చారా ?...... మీరు...? " ఎవరన్నట్లు అర్థాంతరంగా ఆపింది.

" నేను ఆయన స్నేహితుడిని లెండి. నాపేరు కృష్ణమోహన్......ఇంతకూ అతడు వచ్చాడా? లేదా ? "

"మధుమూర్తి మా అన్నయ్యే లెండి. కారణాంతరాల వలన అతడు రావడం కుదరలేదు. అందుకని నేను వెడుతున్నాను. విజయవాడ స్టేషనులో తనను కలుసుకొనడానికి తన స్నేహితురాలు 'సుధారాణి' అన్న ఆవిడ వస్తుందని నాతో కొన్ని కబుర్లు చెప్పి పంపాడు. కాని మీరు వస్తున్నట్లుగా ఏమీ చెప్పలేదే ? "

" ఓ ! ఐసీ ! మధుమూర్తిగారి చెల్లెలన్నమాట మీరు ! వెరీ గ్లాడ్ టు మీట్ యూ ! ..... బై ది బై..... ముఖ్యమైన విషయమేమిటంటే ఆ ' సుధారాణి ' అన్న వ్యక్తిని నేనే."

" ఆ !........ " ఆశ్చర్యంగా, ఆపాదమస్తకం పరీక్షగా చూసింది.

" క్షమించాలి.....అసలు జరిగిందేమిటంటే ' సుధారాణి ' అన్న పేరుతో రచనలు చేస్తూంటాను. అది చూచి, మీ అన్నయ్య, నేను స్త్రీనే కాబోలునని కలం స్నేహం ప్రారంభించాడు. ఏదో సరదాగా నేనూ ఇంతకాలం సుధారాణి పేరుతో జవాబులు వ్రాస్తుండే వాడిని. ఇలాగే ఇప్పటి వరకు గడచింది. కాని సుధారాణి స్త్రీయేనని మీ అన్నయ్య వూహించుకొంటూనే వున్నాడు. తను ఈ రోజు మద్రాసు వెడుతున్నాననీ, తనను తప్పక స్టేషనులో కలుసుకోమని వ్రాశాడు. అతని వుత్తరం చూస్తే, సుధారాణిని కలుసుకో

56 వ పేజీ చూడండి

# ఇంటింటి పజ్యాలు

ఆరుద్ర

## రమాపతి-సీతాపతి-లక్షింపతి

దేవుడంత గొప్పవాడు జెపానులో హీరో హిటో
మాయింట్లో నేను కూడా యథాశక్తి డిటో
పేరేమిటో తెలియనివాడు ఇప్పటికీ అగస్త్యభ్రాత
పెళ్ళాం చుట్టాలవల్ల నాకూ అదే వ్రాత
మన అమ్మాయి మగడు
మరే పేరుకీ తగడు.

# ఊహించని నిజాలు

51 వ పేజీ తరువాయి

దానికి అతనెంత వుత్సాహ పడుతున్నాడో తెలుస్తుంది. దానితో నేను చేసిన పొరపాటు ఏమిటో గ్రహించాను. ‘ సుధారాణి ’ పేరుతో అతన్ని వూరించి, ఆశలు కల్పించినందుకు నిజంగా ఈనాడు చాలా బాధపడుతున్నాను. యదార్థం వివరించి, అతడిని క్షమాపణ కోరుకొందామని వచ్చాను. కాని నాకా అవకాశం లేకపోయింది. . . . . . . . ”

“ ఓహో ! సుధారాణిగారు మీరేనన్నమాట ! మిస్టర్ ! . . . . మీరు చేసిన పని అవతల వ్యక్తి హృదయంతో ఆటలాడుతుందన్న విషయం మీరు గుర్తించలేదు. స్త్రీల పేరుతో కలం స్నేహం చేయడం ఈ రోజుల్లో చాలామంది యువకులకు సరదా అయింది. కాని అదెలాంటి విపరీత పరిణామాలకు దారి తీస్తుందోనన్న ఆలోచన కొంచెం కూడా వుండదు. . . . . . . . . . . పాపం ! సుధారాణి అన్న వ్యక్తికి తన హృదయంలో శాశ్వత స్థానమిచ్చాడు మా అన్నయ్య. ఆ మనిషిని చూడక పోయినా చూచినట్లే భావించి కలలు కంటున్నాడు. తన భగ్న జీవితంలో తిరిగి ఆశలు ఆశలు రేకెత్తించిన సుధారాణిని తన హృదయరాణిగా చేసుకో దలచి ఆ విషయం చెప్పేందుకే అతను రాదలిచాడు. .... కాని ఇప్పుడీ విషయం తెలిస్తే . . . . ? ”

“ నేను చేసింది తప్పని ఒప్పుకొంటున్నాను ... మిస్ —.”

“ మిస్. రాధాదేవి.”

“ రాధాదేవి గారూ ! . . . . నా తప్పు మన్నించి, నన్ను క్షమించమని మీ అన్నయ్యకు చెప్పండి. జీవితంలో ఇక మీద ఎప్పుడూ ఇలాంటివి చేయనని మీకు మాట ఇస్తున్నాను..... ప్లీజ్ కన్వే దిస్ టు యువర్ బ్రదర్ ! ”

“ ........................... ”

“వస్తానండి . . . . . . . . నమస్తే ! ” అని ఆవిడ జవాబుకైనా ఎదురు చూడక, వెనుకకు మరలాడు.

“ మిస్టర్ ! కృష్ణమోహన్ !! ”

పోబోతూవున్నవాడు ఆగి, మరలా ఆవిడ దగ్గరగా వచ్చాడు.

“ అయామ్ ఆల్సో వెరీ సారీ ! . . . . ‘ మధు మూర్తి ’ అన్న వ్యక్తిని నేనే ”

“ ఆ ! . . . . . . !! ” అని ఆశ్చర్యపోయి చూడడం ఈసారి అతని వంతయింది. తదేకంగా ఆవిడ వైపు చూచాడు.

“ అవునండీ ! నేనూ ఏదో సరదాగా మధు మూర్తి, అన్న పేరుతో వుత్తరాలు వ్రాస్తూ వచ్చాను. ఈ రోజు ఇక్కడ నన్ను కలుసుకోబోయే వ్యక్తి సుధారాణి అన్న స్త్రీయే కాబోలునని నేను చేసిన తప్పిదానికి, ఆవిడను క్షమాపణ కోరాలని అనుకొన్నాను. ఆవిడకై ఎదురు చూచాను. కాని ... ఇలా ..... జరుగుతుందని అనుకోలేదు..... మీరూ నన్ను క్షమించాలి.... ప్లీజ్ ! ”

( అందమైన అమ్మాయి, కొనకంటి నీరుతో, “ ప్లీజ్ ! క్షమించండి ! ” అని అర్థిస్తే, కరిగిపోని అబ్బాయి వుండడు కదా ! )

“ అరె ! చాలా విచిత్రంగా వుందే ! ఇన్నాళ్లూ నేను సరదాగా చేసిన పని ఎలా పరిణమిస్తుందోనని ఆందోళన పడ్డాను......... లెటస్ థ్యాంక్ గాడ్ ! ”. అని కాలరు సర్దుకొంటూ జవాబిచ్చాడు కృష్ణ.

‘ క్షమించానులే ’ అన్నట్లు మవునంగా, అందమైన ఆ అమ్మాయి నీటుగా ముస్తాబయిన అబ్బాయిని ఓరచూపుతో క్రీగంట చూచింది. తానూ, ఆవిడ చూపులో చూపు కలిపి, చూస్తున్న కృష్ణమోహన్‌కు గార్డు విజిల్ వూదడం గాని, ట్రెయిన్ మెల్లిగా కదలడం గాని తెలియలేదు. ‘ రాధా కృష్ణులు ’ ( రాధాదేవి, కృష్ణమోహన్‌లు ) తేరుకుని, చూచేసరికి జి. టి. ఎక్స్‌ప్రెస్. ప్లాటు ఫారమ్ వదిలి చాలా ముందుకు పోయింది..... ★

# పంజాబీ వంటలు

14 వ పేజీ తరువాయి

సైజువి నాలుగు ఉడుకబెట్టి, చెక్కుతీసి, ఒకటి నాలుగు ముక్కలు చేసి, మసాలా వేసేటప్పుడు వేయాలి. ఎండు బఠానీలు (మటర్) కూడా, ఇదే మాదిరిగా చేసుకోవచ్చు.

## ఆ లు ద ం

1. సుమారు సైజు బంగాళా దుంపలు అర కిలో
2. పావు కిలో పెద్ద ఉల్లిపాయలు.
3. వెల్లుల్లిపాయ చిన్నది ఒకటి.
4. పచ్చి మిరపకాయలు పది.
5. అల్లం చిన్న ముక్క.
6. రెండు టీస్పూనులు ధనియాలు.
7. ఒక టీస్పూను జీలకర్ర.
8. టీస్పూను మసాలాపొడి.
9. పెద్ద ఉసిరి కాయంత చింతపండు.
10. కొత్తిమీరు కొద్దిగా.
11. కొద్ది పుదీనా.

బంగాళాదుంపలు శుభ్రంగా కడిగి, నీళ్ళుపోసి ఉడుకనివ్వాలి. బాగా మెత్తబడి చితకక మునుపే, అనగా మూడొంతులు ఉడుకనిచ్చి, దించి, చెక్కు తీసి, దుంపలవాపళంగానే ఒక పళ్లెంలో ఉంచాలి. కలాయి బాగా కాగిన తరువాత, మామూలుగా మనం ఇళ్ళలో వాడుకునే, సుమారు సైజు నూనె గిన్నెడు నూనెవేసి, చెక్కుతీసి ఉంచిన బంగాళా దుంపలు కొన్నివేసి, సన్నటి సెగమీద ఎర్రగా వేయించాలి. అన్నీ ఒక స్టీలు గిన్నెలో ఉంచాలి.

పైన చెప్పిన దినుసులన్నీ, తగినంత ఉప్పు, పసుపువేసి, మెత్తగా రుబ్బి— చోలా మసాల మాదిరిగానే, కమ్మటి వాసన వచ్చేవరకూ, వేయించి, ఇప్పుడు ఇందాక వేయించి ఉంచుకున్న బంగాళా దుంపలు ఇందులోవేసి, అవి చిమడకుండా, నెమ్మదిగా కలపాలి.

చింతపండు పిప్పితీసి, పులుసు వేయాలి. పది నిమిషాలు సన్నటి సెగమీద ఉంచి, గరం మసాలా పొడి వేసి, కలిపి దించాలి. ఇది కూడా పూరీల్లోకి చేసుకునే సాగులా పల్చగా చేయాలి. అంటే మనం చింతపండు పులుసు వేసే దానిని బట్టి పల్చన వస్తుంది.

కావలసినవారు ‘తేజ్‌పత్తా’ (ఫూల్‌పత్తి మసాల) రెండు మూడు ఆకులు మసాల వేసేటప్పుడు వేయవచ్చును.

## ఖటలేసబ్జి (పనసకాయకూర)

ఈ కూర పూర్తిగా తయారయవాక, రుచికి ‘మటన్’ కూరలా ఉంటుంది. పనసకాయ అర కిలో తీసుకుని (మాకిక్కడ అన్నీ తూచి ఇస్తారు గదా), ఉప్పు, పసుపు, నూనెరాసి, చెక్కుతీసి, పనస కాయను పెద్ద ఉసిరికాయంత ముక్కలుగా తరిగి ఉంచుకోవాలి. పనసకాయ గింజలు— తరుగుతుంటే అడ్డం వచ్చిన వాటి చెక్కు తీసివేయాలి. గింజల లోనే, పనస కాయను వండాలి.

ఆలుదం యొక్క మసాల కొలతలే దీనికి పనికి వస్తాయి. వెల్లుల్లిఘాటు ఇష్టములేని వారు మానవచ్చును. మసాల అంతా చిటికెడు, ఉప్పు పసుపు వేసి, మెత్తగా రుబ్బి ఉంచుకోవాలి.

తరిగి ఉంచుకున్న పనసకాయ ముక్కలను బంగాళా దుంపలు (ఆలుదంవి) వేయించి నట్టుగా, ఎర్రగా వేయించి, (ఇరువది నిమిషాలు వేయించ వచ్చును) దించి, ఒక స్టీలు గిన్నెలో ఉంచాలి.

పనస ముక్కలు వేయించగానే, అందులో మిగిలిన నూనెలో మరి కాస్త నూనె వేసి, రుబ్బి ఉంచిన మసాల ముద్దను వేసి, బాగా వేగి సువాసన వస్తున్న సమయంలో, వేయించుకున్న పనస ముక్కలను వేసి, పది నిమిషాలు కలుపుతూ ఉండాలి. ఆ తరువాత పావుశేరు గ్లాసుతో రెండుగ్లాసుల నీళ్లు పోసి, తగినంత ఉప్పు, పసుపువేసి, బాగా ఉడుకనివ్వాలి. ముక్కలు చితక కూడదు. లేతకాయ అయితే త్వరగా ఉడుకుతుంది. బాగా ఉడికిన తరువాత, చింతపండు పులుపు కొద్దిగా వేయాలి. ఇది కూడా, ‘ఆలుదం’ మాదిరి గరిటజారు పల్చగానే ఉంటుంది. కూర చాలా రుచిగా ఉంటుంది.

అయితే పంజాబీవాళ్ళు, ఉత్తర హిందూస్తానీ వాళ్ళు చింతపండు బదులు ‘ఆంచూరు’ పొడిగాని, ‘అనార్‌దానా’ గాని వాడుతారు. ఒక వేళ పులుపు వేయకపోతే, చింతపండు పచ్చడి విడిగా చేస్తారు. ఈ కూర అన్నంలోకి కూడా చాలా బాగుంటుంది.

కె. సుశీలాశర్మ

# భోలానాథుని కాశీ

9 వ పేజీ తరువాయి

అధిపతులు. తమ ప్రాచీన సంప్రదాయాంతో ఆయనకు నమ్మకం ఉన్నదట. ప్రతి ఏడాదీ జులై నెలలో ‘లోర్కాచాట్’ అనే రోజున నగరంలో ఉన్న డాన్సుచేసే అమ్మాయిలు, ఈ ఆశ్రమానికి వెళ్లి, పాటలుపాడి, ఆశీస్సులు పొందివస్తారట. శ్మశాన వాటికలనుంచి, శిష్యులవద్దనుంచి ఈయన ఆహారం తెప్పించుకుని తింటూ ఉంటారు. త్రిశూలమూ, అఖండ అగ్నివున్న ఆశ్రమంలోని చిన్న గదిలోనే ఈయన నివసిస్తుంటారు. సాదాగా ఉంటూ, చిన్న ధోవతిని ధరిస్తారు. ఏ ప్రశ్న అడిగినా ‘రామ్ రామ్’ అంటూ ఉంటారు.

ఎలాంటి హంగామా లేకుండా ఉంటారు వీళ్ళు, చాలావరకు నాలుగు గోడల మధ్యనే జీవితాన్ని గడుపుతుంటారు.

ఆంధ్రపత్రిక విలేఖరి. ★

**Edited, Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press; 6 &7 Thambuchetty Street Madras-1. Phone: 22244 & 23713. Chief Editor S. Sambhu Prasad.**